మానేరు **జనత** ®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

18.3.2026 బుధవారం Wednesday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 328 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
శ్రేయోభిలాషులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


## విరాట్, రోహిత్‌తో విభేదాలు

మౌనం వీడిన గౌతమ్ గంభీర్


7

### తెలంగాణ శాసనసభలో

# మాటల యుద్ధం

## సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది



- సీఎం సంతకానికే దిక్కులేకపోతే ఎలా
- ఎక్కడ పోయిందో సిట్ ద్వారా వెతికి పట్టండి
- ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది నిజం కాదా
- గత గవర్నర్ ప్రసంగాలకు..నేటికి ఏం తేడా
- గవర్నర్ ప్రసంగంలోనే తప్పులు దొర్లితే ఎలా
- ఐటి సెక్రటరీ ఎవరో వారిని తొలగించండి
- ఢిల్లీకి వెళ్లి నిధులు తేకుండా..నిధులు ఇచ్చి వస్తున్నారు
- 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది
- కాంగ్రెస్ గ్యారెంటీలకు..ప్రభుత్వానికి జీరో వాల్యూ
- ధన్యవాద తీర్మానంపై ఎందుకు ధన్యవాదాలు తెలపాలి
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ విసుర్లు

**జనతా న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు. ఈ క్రమంలో నేనే రాజు.. నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకు పోలేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీ దస్త్రంపై సీఎం సంతకం చేశారని 2023 నాటి గవర్నర్ ప్రసంగంలో ఉంది. ఏళ్లు గడిచినా సీఎం సంకల్పం, చిత్తశుద్ధి

మిగతా 2 లో

## ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ

- పెండింగ్ డీఏల విషయంలో జాప్యమెందుకు
- ఉద్యోగుల గడ్డు పరిస్థితులను పట్టించుకోని సర్కార్
- అసెంబ్లీలో విమర్శలు గుప్పించిన కెటిఆర్



### గత ప్రభుత్వ పాపాలను మరచి

# మాట్లాడొద్దు

**కేటీఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు**

**ఏమేం చేశామో లెక్కలతో సహా వివరిస్తామన్న భట్టి**

గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ మాట్లాడుతున్నంత సేపు మంత్రులు పలు అంశాల్లో తిప్పి కొట్టారు. గత హయాంలో చేసిన తప్పులు మరచి, ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. చేస్తున్న అభివృద్ధిని అభినందించి, తగిన సూచనలు చేస్తే మంచిదని అన్నారు. కేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు.

## రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం



- అభివృద్ధి ఎజెండాగా మా ప్రయాణం
- జాతీయ పార్టీగా ఢిల్లీకి వెళుతూనే ఉంటాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు

02

# రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి బాటలు

- 61 వేల మంది రైతులకు 'ఫార్మర్ కిట్ల' పంపిణీ ప్రారంభం
- రైతు నేస్తం 86వ ఎపిసోడ్ వేదికగా కార్యక్రమం
- ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని రైతులకు పిలుపు
- 20 నుండి 22 వరకు ఘనంగా 'రైతు మహోత్సవం'
- 22న నర్మెట్టలో సీఎం చేతుల మీదుగా రైతుభరోసా విడుదల
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


03

### రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో

# కీలక నిర్ణయం

**విచారణకు సిట్ ఏర్పాట్లు చేస్తూ ప్రభుత్వం ఆదేశం**

**చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.


02

## రోహిత్‌రెడ్డి వ్యవహారంపై బీఆర్ఎస్ సీరియస్

**షాకాజ్ నోటీసులు జారీచేసిన గులాబీ పార్టీ**

- వారంలోగా సవివరమైన వివరణ ఇవ్వాలని ఆదేశం
- లేకుంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరిక



## దత్తత తీసుకున్నా.. 3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

**పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే**

- పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం
- ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు

## అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం

- కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి
- దాడిలో 400 మంది మృత్యువాత
- మంటల్లో చిక్కుకున్న ఆస్పత్రి భవనం
- దాడి ఘటనను తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం

అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని.. ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది.


04

# గత ప్రభుత్వ పాపాలను మరచి మాట్లాడొద్దు

## కేటీఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

## ఏమేం చేశామో లెక్కలతో సహా వివరిస్తామన్న భట్టి



**హైదరాబాద్,మార్చి17 :** గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ మాట్లాడుతున్నంత సేపు మంత్రులు పలు అంశాల్లో తిప్పి కొట్టారు. గత హయాంలో చేసిన తప్పులు మరచి, ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. చేస్తున్న అభివృద్ధిని అభినందించి, తగిన సూచనలు చేస్తే మంచిదని అన్నారు. కేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారంలో ఉండి మహిళా సాధికారతను గాలికి వదిలేశారు. మీ ఇంటి ఆడబిడ్డపై మీకు ఏ గౌరవం ఉందో రాష్ట్రమంతా చూస్తోంది. కానీ రాష్ట్ర మహిళల గౌరవంపై చిన్న చూపు వద్దు. రాష్ట్రాన్ని అభాసుపాలు చేయాలనే ఆలోచన మంచిది కాదని భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం

## అభివృద్ధి ఎజెండాగా మా ప్రయాణం

## జాతీయ పార్టీగా ఢిల్లీకి వెళుతూనే ఉంటాం

## కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,మార్చి17 :** కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. ఈ విషయాన్ని కేటీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. టెక్నికల్‌గా మాట్లాడితే బీఆర్ఎస్ ఒక్క రూపాయి కూడా రుణం ఇవ్వలేదన్నారు. మహిళలంటే ఎందుకు చులకన అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మహిళా సాధికారతపై కేటీఆర్ హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'మీరు పావలా వడ్డీ ఇవ్వలేదు.. మేము ఇస్తున్నాం. గోబెల్స్ ప్రచారంలో బీఆర్ఎస్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే ఎవరూ లేరు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారు. ఈరోజు కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అంటూ కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో ఎంవోయూ, పెట్టుబడులపై ఆయన వివరణ ఇచ్చారు. సిఎం పదేపదే ఢిల్లీకి వెళుతున్నారని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తిప్పికొట్టారు. కేంద్రంతో కొట్లాడి అయినా నిధులు తెచ్చి, రాష్ట్రాన్ని బాగు చేస్తామని అన్నారు. ప్రధాన మంత్రిని కలవడంలో తప్పేముందని అన్నారు. గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇస్తారని ఆశించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని.. దిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలుస్తున్నామన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎన్నోసార్లు దిల్లీకి చక్కర్లు కొట్టారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి కేటీఆర్ సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నామని.. ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారంటూ విమర్శించారు. ప్రధానమంత్రి దగ్గరకు కేటీఆర్ ఎన్నిసార్లు వెళ్లారో లెక్క తీయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నిసా÷-లంల్గ÷నా ఢిల్లీకి వెళతామని.. ప్రధానిని మంత్రులను కలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి బీఆర్ఎస్‌లా తాము ఢిల్లీకి వెళ్లడం లేదని అన్నారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో ఎ÷-లాప్ అయింది బీఆర్ఎస్ అంటూ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

# ప్రేమించి పెళ్లి చేసుకుని..ప్రాణం తీసిన భర్త

## నాలుగు నెలల గర్భిణిని హతమార్చి పరార్

**జగిత్యాల,మార్చి17 :** జగిత్యాల జిల్లాలో దారుణం జరిగింది. నాలుగు నెలల గర్భవతిగా ఉన్న భార్యపై భర్త కత్తితో దాడి చేసి చంపాడు. కోరుట్ల మండలం మాదాపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు ప్రాథమికంగా తెలిపిన వివరాల ప్రకారం.. 8 నెలల క్రితం కోరుట్లకు చెందిన చిత్తరి హరిబాబు, మాదాపూర్‌కు చెందిన వైష్ణవి (19) ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి అతను మాదాపూర్‌లోనే నివాసముంటున్నారు. హరిబాబు ప్రభుత్వ ఆస్పత్రిలో ఒప్పంద పద్ధతిలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. వైష్ణవి రీల్స్ చేస్తూ యూట్యూబ్ ఛానల్ నడిపిస్తోంది. గత కొద్దిరోజులుగా వీరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం వేకువజామున 4 గంటలకు వైష్ణవిపై హరిబాబు కత్తితో దాడి చేశాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఉదయం కుటుంబసభ్యులు చూసేసరికి రక్తపుమడుగులో వైష్ణవి పడి ఉంది. పోలీసులకు సమాచారం అందించడంతో వారు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బైక్‌ను ఢీకొన్న బస్సు...విద్యార్థి మృతి

**గద్వాల,మార్చి17 :** జోగులాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గద్వాల రైల్వే స్టేషన్ సమీపంలో బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్‌పై వెళ్తున్న ఒక విద్యార్థి మృతిచెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం గురించి సమాచారం తెలియగానే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతుడిని రాము (17)గా గుర్తించారు. గాయపడిన మరో ఇద్దరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూలు ఆస్పత్రికి తరలించారు. బాధితులను హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య కాలేజీ విద్యార్థులుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని

# తెలంగాణ శాసనసభలో మాటల యుద్ధం

మొదటి పేజీ తరువాయి

ఏమైంది?తొలి క్యాబినెట్‌లోనే ఆరు హామీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బహిరంగ వేదికపై సీఎం సంతకం చేసిన దస్త్రం ఏమైందన్నారు. సీఎం ఫైల్‌కే దిక్కు లేకపోతే కాంగ్రెస్ మాటలు ఎవరు నమ్ముతారని, మాయ-ుమైన దస్త్రం కోసం సిట్ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.కాంగ్రెస్ నేతలు దిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే.. నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెప్పుకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసి పడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెప్పుకంటున్నాడని.. ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇప్పుడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు.

పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు.



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా అని అడిగారు. పదే పదే అబద్ధాలు వల్లె వేస్తే లాభం ఎవరికి అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవుపలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు. ఇకపోతే 2023లో ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.46లక్షలు. తాజాగా గవర్నర్ ప్రసంగంలో ఆ సంఖ్య 9.39లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 7వేల ఉద్యోగాలు తగ్గాయనేది వాస్తవమా? కాదా?ఉద్యోగాలు ఎందుకు తగ్గాయి? బీఆర్ఎస్ హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తక్కువగా వచ్చినా రాష్ట్రాన్ని దీటుగా నిలబెట్టాం. మనది కేంద్రంపై ఆధారపడే రాష్ట్రం కాదని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు జీవో చూపించండి. ఇక్కడే రాజీనామా చేసి నేను వెళ్లిపోతాను' అంటూ సవాల్ విసిరారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించవద్దంటూ డిప్యూటీ సీఎంకు సూచించారు. భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అబద్ధమని.. రాష్ట్రంలోని మహిళలంతా చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నది తప్పు మాట అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలని సినిమా చూపించిందే కాంగ్రెస్ అని.. సోనియా గాంధీని బలిదేవత అని తాము అనలేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు ఏదీ

## పెండింగ్ డీఏల విషయంలో జాప్యమెందుకు

## ఉద్యోగుల గడ్డు పరిస్థితులను పట్టించుకోని సర్కార్

## అసెంబ్లీలో విమర్శలు గుప్పించిన కెటిఆర్

**హైదరాబాద్,మార్చి17 :** తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, పీఆర్సీ అమలు , పెండింగ్ డీఏల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆయన ఎండగట్టారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పీఆర్సీ వేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేటికీ ఆ దిశగా అడుగులు వేయకపోవడం ఉద్యోగ వర్గాలను వంచించడమేనని ఆయన విమర్శించారు. పీఆర్సీ గడువు ముగిసి 27 నెలలు కావస్తున్నా ఇంకా పత్తా లేదని, అలాగే 5 డీఏలు బాకీ ఉండటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. కేవలం సర్వీసులో ఉన్న ఉద్యోగులే కాకుండా, రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి రాష్ట్రంలో అత్యంత దయనీయంగా మారిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ చేసిన తర్వాత రావాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందక, ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటివరకు సుమారు 80 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించి పలు ఉదాహరణలను ప్రస్తావిస్తూ.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి కూడా డబ్బులు లేక, తమకు రావాల్సిన సొంత సొమ్ము కోసం ఎదురుచూస్తూ ప్రాణాలు వదిలిన ఘటనలు కలచివేస్తున్నాయని పేర్కొన్నారు. 60 లక్షల రూపాయల వరకు బెనిఫిట్స్ రావాల్సిన ఇన్స్ట్రక్టర్లు, హెడ్ మాస్టర్లు అప్పుల ఒత్తిడితో గుండెపోటుకు గురై మరణించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన విమర్శించారు. మరోవైపు నిరుద్యోగుల విషయంలోనూ ప్రభుత్వం మాట తప్పిందని కేటీఆర్ మండిపడ్డారు. గత ఏడాది జూన్ 2న ప్రారంభిస్తామన్న 'రాజీవ్ యువ వికాసం' పథకం ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని ఎద్దేవా చేశారు. తన పార్టీ అధిష్టానానికి వెయ్యి కోట్లు ఇచ్చే సత్తా ఉందని చెప్పుకునే ముఖ్యమంత్రి, రాష్ట్రం కోసం కష్టపడి పనిచేసిన ఉద్యోగులకు , భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని ఆయన నిలదీశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యోగుల పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీ ప్రక్రియను వేగవంతం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# రోహిత్ రెడ్డి డ్రగ్స్ కేసులో కీలక నిర్ణయం

## విచారణకు సిట్ ఏర్పాట్లు చేస్తూ ప్రభుత్వం ఆదేశం

## చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు

**హైదరాబాద్,మార్చి17 :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబాయ్ లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు? ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు? వారికి మీకు ఉన్నా లింకులు, దుబాయ్ లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది. మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌పై ఆదివారం పోలీసులు అకస్మికంగా దాడి చేశారు. ఈ సమయంలో న్యూఢిల్లీకి చెందిన నమిత్ శర్మ.. కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. వారిని చుట్టిముట్టారు. ఈ సందర్భంగా 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. వారిలో పలువురికి పాజిటివ్ వచ్చింది. వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సైతం ఉన్నారు. ఆయనకు కూడా డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది. అలాగే పైలట్ రోహిత్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది. ఈ నేపథ్యంలో వీరిద్దరికి వారి వారి పార్టీల నుంచి నోటీసులు అందాయి. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలంటూ వారికి ఆయా పార్టీలు స్పష్టం చేశాయి. అప్పటి వరకు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్నాయి.

# రోహిత్‌రెడ్డి వ్యవహారంపై బీఆర్ఎస్ సీరియస్

## షాకాజ్ నోటీసులు జారీచేసిన గులాబీ పార్టీ

## వారంలోగా సవివరమైన వివరణ ఇవ్వాలని ఆదేశం

## లేకుంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరిక



**హైదరాబాద్, మార్చి 17 :** మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ బిగ్ షాక్ ఇచ్చింది. రోహిత్‌కు పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. డ్రగ్స్ కేసుకు సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ షోకాజ్ నోటీసులు ఇచ్చింది. 'డ్రగ్స్ కేసులో మీ ప్రమేయం ఉన్నట్లు మీడియా ద్వారా వార్తలు వచ్చాయి. అదే విధంగా పోలీస్ కేసు నమోదు అయిన నేపథ్యంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి నోటీసులు జారీ చేసినట్లు' నోటీసుల్లో పేర్కొంది. ఈ వ్యవహారం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందని, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని రోహిత్ రెడ్డికి పార్టీ ప్రధాన కార్యదర్శి పేరుతో నోటీసులు జారీ అయ్యాయి. ఈ అంశంపై ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని బీఆర్ఎస్ ఆదేశించింది. గడువులోపు సంతృప్తికరమైన వివరణ ఇవ్వకపోతే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకుంటామని పార్టీ అధిష్ఠానం హెచ్చరించింది. ఇకపోతే పైలట్ రోహిత్ రెడ్డి వ్యవహారాన్ని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై వారం రోజుల్లోగా స్పష్టంగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. షోకాజు నోటీసుకు గడువులోపు వివరణ సమర్పించకపోతే.. పార్టీ నియమావళి ప్రకారం వేటు వేస్తామని హెచ్చరిం చారు. కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ క్రమశిక్షణా వ్యవహారాల బాధ్యులు సోమ భరత్ కుమార్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన ఒక సమావేశంలో హాజరైన సమయంలో, అక్కడ మాదక ద్రవ్యాలు వినిగియోంచారని వివిధ మీడియా నివేదికలు, ఇతర విశ్వసనీయ సమాచారం ద్వారా పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టికి వచ్చిందని షోకాజ్ నోటీసుల్లో తెలిపారు. ఈ వార్తలు విస్తృతంగా మీడియాలో ప్రసారం కావడంతో పాటు పార్టీకి, ప్రజల్లో కూడా తీవ్ర ఆందోళనలు కలిగించాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక బాధ్యతాయుతమైన రాజకీయ సంస్థగా చట్టపరమైన నిబంధనలు, నైతిక విలువలు పాటించడంలో విశ్వాసం కలిగిందని నోటీసుల్లో పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగం లేదా వాటితో ఏ విధమైన సంబంధం కలిగి ఉండటాన్ని బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సంఘటనలో పైలర్ రోహిత్ రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణలు పార్టీకి తీవ్రమైన అపకీర్తిని తెచ్చిపెట్టాయని అన్నారు. అలాగే పార్టీ ప్రతితష్ట, విశ్వసనీయతకు భంగం కలిగించే అవకాశాలు కల్పించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశం మేరకు ఈ నోటీసులు అందిన తేదీ నుంచి 7 రోజుల్లోపు మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై జవాబును స్పష్టంగా వివరిస్తూ సమగ్రంగా లిఖితపూర్వక వివరణ సమర్పించాల్సిందిగా నోటీసులు ద్వారా ఆదేశిస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై పార్టీ నాయకత్వం సమగ్రంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే వరకు పార్టీ కార్యక్రమాలు, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉండాల్సిందిగా ఆదేశించారు. గడువు తేదీలోగా సంతృప్తికరమైన వివరణ సమర్పించకపోతే పార్టీ రాజ్యాంగం, నియమావళి ప్రకారం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే మీపై తగిన క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి బాటలు

**61 వేల మంది రైతులకు 'ఫార్మర్ కిట్లు' పంపిణీ ప్రారంభం**

**రైతు నేస్తం 86వ ఎపిసోడ్ వేదికగా కార్యక్రమం**

**ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని రైతులకు పిలుపు**

**20 నుండి 22 వరకు ఘనంగా 'రైతు మహోత్సవం'**

**22న నర్మెట్టలో సిఎం చేతుల మీదుగా రైతుభరోసా విడుదల**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్,మార్చి17 :** జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నేడు సచివాలయ ప్రాంగణం నుండి నిర్వహించిన 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ 86వ ఎపిసోడ్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపిక చేసిన రంగరెడ్డి జిల్లాకు చెందిన రైతులకు ప్రత్యేక 'ఫార్మర్ కిట్లను' అందజేసి రాష్ట్రవ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రసాయన ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వాడకం వల్ల మానవ ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు వాతావరణం కలుషితం అవుతున్న తరుణంలో, మన పూర్వీకులు ఆచరించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులే రైతులకు, సమాజానికి క్షేమకరమని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 489 క్లస్టర్లను గుర్తించి, ఒక్కో క్లస్టర్ నుండి 125 మంది చొప్పున మొత్తం 61,125 మంది రైతులను ఈ పథకం కోసం ఎంపిక చేశారు. వీరికి అవగాహన తో పాటుగా ఫార్మర్ కిట్లను అందజేశారు. 20, 21, 22 తేదీల్లో ప్రభుత్వం నిర్వహించనున్న 'రైతు మహోత్సవ' కార్యక్రమానికి రైతులు భారీగా తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు. 50కి పైగా స్టాల్స్, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉంటుందని అన్నారు. 22న ముఖ్యమంత్రి చేతుల మీదుగా యాసంగి సీజన్ రైతు భరోసా నిధుల జమ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ల్గ÷తులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుంటూ అధిక ఆదాయాన్ని గడించాలని మంత్రి ఆకాంక్షించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమంలో లక్ష్యానికి మించి 110శాతం నమోదు చేసి దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలచి కేంద్ర ప్రభుత్వం ద్వారా 422.64 కోట్ల ప్రత్యేక ప్రోత్సాహకం పొందడంలో కీలక పాత్ర పోషించిన వ్యవసాయ విస్తరణ అధికారులు మండల వ్యవసాయ అధికారులు సహాయ సంచాలకులు జిల్లా వ్యవసాయ అధికారులను ఈ సందర్భంగా మంత్రి భినందించారు ప్రకృతి వ్యవసాయం రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయానికి పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని రైతులు ఈ విధానాన్ని అవలంబించాలని సూచించారు. రూ42 కోట్లతో ఈ పథకాన్ని అమలుచేస్తున్నట్లు, దానిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 489 క్లస్టర్లు దాదాపు 61,125 ఎకరాలలో ఈ సంవత్సరం ప్రకృతి వ్యవసాయం సాగు విధానంలోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికా చేయడం జరిగిందని అందుకు గాను 61,125 మంది రైతులను ఎంపిక చేసి రైతు వేదికలల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేసారు. అంతే గాక వీరికి సాగులో మరియు మార్కెటింగ్ లో తోడ్పడే విధంగా కృషిసఖి లను క్లస్టర్ కు ఇద్దరు చొప్పన నెలకి 5000 గౌరవ వేతనం ఇచ్చి నియమించడం జరిగిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన బీజామృతం, జీవామృతం, దశపర్ణి వంటి జీవ ఉత్పాదకాలు స్వయంగా తయారు చేసుకోలేని రైతుల కోసం ప్రభుత్వం జీవ ఉత్పాదక తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇందుకు రూ లక్ష కేటాయించినట్లు తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నర్మెట్టలో రైతు మహోత్సవాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవంలో వ్యవసాయ, పశుసంవర్ధక మరియు అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడే దాదాపు 150 ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 22న నర్మెట్టలో ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా మొదటి విడుత రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 20,600/- కోట్ల రైతు రుణమాఫీ ఒకే దఫాలో విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. అంతేగాక గతంలో ఎన్నడూ లేని విధంగా ఖరీఫ్ లో 9 రోజులలో 9000/- కోట్లు రైతు ఖాతాలలో జమ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది అని అన్నారు. అదేవిధంగా నూనె గింజలు, పప్పు దినుసులు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు స్థిరమైన ఆదాయం అందించడంలో సహకరిస్తుందని, ప్రకృతి విపత్తులు, పక్షులు, జంతువుల వల్ల కలిగే నష్టాలు తక్కువగా ఉంటాయని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి , తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ కార్యదర్శి కె.సురేంద్రమోహన్, వ్యవసాయ సంచాలకులు బి. గోపి పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**ఇఫ్తార్ వేడుకలు సామరస్యానికి నిదర్శనం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**హైదరాబాద్, మార్చి 17 :** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం, సేవాభావం, మానవత్వానికి ప్రతీకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ , తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో నిర్వహించిన దావత్-ఏ-ఇఫ్తార్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమాజంలో అట్టడుగు వర్గాల గొంతుకగా నిలిచే జర్నలిస్టులు కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు వారధిలా పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ విషయంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, అక్రిడిటేషన్ కమిటీలో జర్నలిస్టుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇళ్ల స్థలాల కేటాయింపు, హెల్త్ కార్డుల మంజూరు వంటి అంశాల్లో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో కానీ అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటులో కానీ జర్నలిస్టుల అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, సుల్తాన్ ఉల్ ఉలూమ్ విద్యాసంస్థల సెక్రటరీ జఫర్ జావేద్, పిస్తా హౌస్ సీఈఓ ఎం.ఏ. మజీద్, టీయూడబ్ల్యూజే అధ్యక్షులు కె. విరాహత్‌అలీ, ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎం.ఏ. మజీద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తు కట్టలతో వెళ్లడంపై భద్రతా సిబ్బంది అభ్యంతరం

**అసెంబ్లీ గేటు వద్ద బిజెపి ఎమ్మెల్యేల నిరసన**




**హైదరాబాద్,మార్చి17 :** తెలంగాణ అసెంబ్లీ ఎంట్రీ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజాపాలన దరఖాస్తులతో అసెంబ్లీకి వెళ్లిన బీజేపీ ఎమ్మెల్యేలు... ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ప్రవేశ ద్వారం వద్ద బీజేపీ ఎమ్మెల్యేలను భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. పేపర్ కట్టలు లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి లేదని భద్రతా సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యేలు తీవ్రంగా వాదించారు. దీంతో బీజేపీ ఎమ్మెల్యేలు, పోలీసు-భద్రతా సిబ్బంది మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు భద్రతా సిబ్బంది పేపర్ బండిల్స్‌ను తీసుకొని బీజేపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ లోపలికి అనుమతించారు. అసెంబ్లీ ఎంట్రీ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. కాగా.. రైతు సమస్యలపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ నిరసనకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఈనెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదిలాబాద్ కేంద్రంగా బీజేపీ ఎమ్మెల్యే పర్యటించారు. రైతుల నుంచి పంటల బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. రైతులు ఎదుర్కొంటున్న పంట నష్టాలకు తగిన న్యాయం జరగాలంటే బీమా పథకం అమలు అవసరమని బీజేపీ ఎమ్మెల్యే పట్టుబట్టారు. వెంటనే రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేస్తున్నారు.

# ఫిరాయింపులపై కెటిఆర్ ప్రస్తావన

**తీర్పు చదవకుండా వ్యాఖ్యలు సరికాదన్న స్పీకర్**

**స్పీకర్‌ను తప్పపడతారా అంటూ పొంగులేటి ఫైర్**

**హైదరాబాద్,మార్చి17 :** పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య మాటల యుద్ధం సాగింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్ పై స్పీకర్ తీర్పును కేటీఆర్ ప్రస్తావించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దానం కాంగ్రెస్ బీ ఫామ్ పై ఎంపీగా పోటీ చేశారని అన్నారు. దానం పార్టీ మారినట్లు ఆధారలు లేవని స్పీకర్ తీర్పు చెప్పడాన్ని తప్పుబట్టారు. అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన స్పీకర్.. కేటీఆర్ జడ్జిమెంట్ మొత్తం చదవకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. తనపై విమర్శలు చేసిన ప్రతీ సారి మీడియా ముందుకు వచ్చి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఉన్నత పదవిలో ఉన్న తనను అవమానించడం కరెక్ట్ కాదన్నారు. పార్టీ ఫిరాయింపులపై జడ్జిమెంట్ కాపీ పూర్తిగా చదివి మాట్లాడాలని కేటీఆర్ కు సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. జడ్జి స్థానంలో ఉన్న స్పీకర్ నే ప్రశ్నించడం కరెక్ట్ కాదన్నారు. బీఆర్ఎస్ నిజాయితీగా ఉంటే ఎందుకు ఎన్నికల్లో ఓడిపోతుందని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని ఫైర్ అయ్యారు. అధికారంలో ఉన్నపుడు ఒకలా..ప్రతిపక్షంలో ఉన్నపుడు మరో విధంగా మాట్లాడటం కేటీఆర్ కే చెల్లుతుందన్నారు. కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా కౌంటర్ ఇచ్చారు. మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్టీ ఫిరాయింపుల గురించి మీ నాన్నను అడగాలంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేసిన విధానాన్ని అడిగి తెలుసుకోవాలని సూచించారు.

# హ్యామ్ రోడ్ల పేరుతో 18వేల కోట్ల కుంభకోణం

**మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపణలు**

**హైదరాబాద్,మార్చి17 :** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి సంచలన ఆరోపణలు వెలువడ్డాయి. అసెంబ్లీలో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్రంలో భారీ కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. హ్యామ్ రోడ్ల పేరిట సుమారు రూ.18 వేల కోట్ల స్కాం జరుగుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆనాడు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తే రేవంత్ రెడ్డి వద్దు అని గొడవ పెట్టారని.. ఇప్పుడు 10 శాతం మొబిలైజేషన్ ఇస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. ఈ రకంగా రాష్ట్రంలో అతిపెద్ద కుంభకోణం జరుగుతోంది. హ్యామ్ రోడ్ల పేరుతో రూ.18 వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ లో రూ.12 వేల కోట్లు, పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో రూ.6 వేల కోట్లు కలిపి భారీ స్థాయిలో అవకతవకలు జరుగుతున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇస్తే అప్పటి ప్రతిపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి వద్దు అని గొడవ పెట్టారు. ఇప్పుడు అదే ప్రభుత్వం 10 శాతం మొబిలైజేషన్ ఇస్తోంది. ఇందులో కమిషన్లు తీసుకుని ఎన్నికల ఖర్చు కోసం పంపబోతున్నారు. ఈ వ్యవహారం పెద్ద స్థాయి స్కాం గా మారే ప్రమాదం ఉంది' అని ఆరోపించారు. ఈ టెండర్లకు సీఓటీ అనుమతి కూడా అవసరం లేకుండా, డిపార్ట్‌మెంట్ స్థాయిలోనే అనుమతులు ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 34 టెండర్ ప్యాకేజీలలో ఇప్పటికే 24 టెండర్లు ఓపెన్ చేసినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ల మధ్య కుమ్మక్కుతో 20 నుంచి 30 శాతం వరకు అధిక ధరలకు టెండర్లు వేయించారని కూడా ఆరోపించారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రజల డబ్బును కాపాడాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# కూకట్‌పల్లి కోటి రూపాయల దోపిడీ ఘటన

**కళ్లల్లో కారం చల్లి దోచుకున్న దుండగులు**

**వివరాల ఆధారంగా రంగంలోకి పోలీసులు**

**హైదరాబాద్,మార్చి17 :** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతంలో భారీ దోపిడీ కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దుండగులను పట్టుకునేందుకు బృందాలు రంగంలోకి దిగాయి. సోమవారం రాత్రి సుమారు 9:40 గంటల సమయంలో జరిగిన ఈ ఘటనలో స్కూటీపై డబ్బులు తరలిస్తున్న ఇద్దరిపై దుండగులు దాడి చేసి కోటి రూపాయల నగదును దోచుకెళ్లారు. ఈ సంఘటన కూకట్‌పల్లి పిలర్ నెంబర్ 825 సమీపంలో, ఏసీపీ కార్యాలయం పక్కనే జరగడం మరింత సంచలనంగా మారింది. పోలీసుల వివరాల ప్రకారం మహ్మద్ ఖుస్రూ (42), మహ్మద్ అజీముద్దీన్ (38) అనే ఇద్దరు వ్యక్తులు స్కూటీపై కోటి రూపాయల నగదును తరలిస్తున్నారు. వీరు బహదూర్‌పురాకు చెందిన ఏసీ మెకానిక్స్. అనుమానం రాకుండా ఉండేందుకు గోల్డ్ డ్రాప్ కార్టన్ బాక్స్‌లో కోటి రూపాయలను పెట్టుకుని బైక్‌పై తరలించే ప్రయత్నం చేశారు. కూకట్‌పల్లి పిల్లర్ నెంబర్ 825 వద్ద ఏజెంట్లు డబ్బు కలెక్ట్ చేసుకున్నారు. అయితే వీరిని ముందుగానే గమనించిన దుండగులు మూడు బైక్‌లపై ఫాలో అయ్యారు. డబ్బు కలెక్ట్ చేసుకుని కేవలం 100 మీటర్ల దూరం ప్రయాణించగానే.. నలుగురు దుండగులు స్కూటీపై వెళ్తున్న వారిపై కారం పొడి చల్లి దాడి చేశారు. దీంతో బాధితులు కింద పడిపోగా.. వెంటనే నగదు ఉన్న బాక్స్‌ను తీసుకుని దుండగులు పరారయ్యారు. ఈ ఘటనలో ఉపయోగించిన బైక్‌లు ప్యాషన్ ప్లస్, ఎఫ్‌జెడ్ మోడల్స్‌గా పోలీసులు గుర్తించారు. డబ్బు హవాలా నగదై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. అలాగే డబ్బు తరలింపు సమాచారం ముందుగానే తెలిసిన వ్యక్తులే ఈ దోపిడీకి పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటన అనంతరం పోలీసులు బాధితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డబ్బు ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు? ఎవరిది? వంటి వివరాలను సేకరిస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటనతో నగరంలో భద్రతా వ్యవస్థపై మరోసారి చర్చ మొదలైంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# మియాపూర్ వద్ద బస్సు ఫార్మా బోల్తా

**ఒకరికి తీవ్ర గాయాలు...స్వల్పంగా ట్రాఫిక్ జామ్**


**హైదరాబాద్,మార్చి17 :** హైదరాబాద్ మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ పార్మా కంపెనీకి చెందిన బస్సు బోల్తా పడింది. ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలవ్వగా.. మిగిలిన వారు స్వల్పంగా గాయపడ్డారు. లీ ఫార్మా కంపెనీకి చెందిన మినీ బస్సు మంగళవారం ఉదయం 80 గంటలకు 10 మంది ఉద్యోగులతో కేపీహెచ్‌బీ నుంచి గడ్డిపోతారం బయల్దేరింది. 8.30 గంటల సమయంలో మియాపూర్ చౌరస్తా నుంచి బాచుపల్లి వెళ్లే మార్గంలో బీకే ఎన్‌క్లేవ్ సమీపంలో యూటర్న్ వద్ద రెండు బస్సులు సమాంతరంగా వెళ్తున్నాయి. ఈ క్రమంలో ఓ బస్సును ఆకస్మికంగా కుడి వైపునకు తిప్పారు. దీంతో లీ ఫార్మాకు చెందిన బస్సు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి అవతలివైపు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో బస్సు ముందు సీటులో కూర్చున్న వ్యక్తి తలకు గాయాలయ్యాయి. మిగిలిన వారు స్వల్పంగా గాయపడ్డారు. రహదారిపై బస్సు బోల్తా పడటంతో కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించింది. వెంటనే మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్రేన్ సాయంతో బస్సును పైకి లేపి, పక్కకు తీసుకెళ్లారు. అనంతరం ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

**పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే**

**పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం**

**ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు**



**న్యూఢిల్లీ,మార్చి17 :** ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు పొందడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతృత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్-2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. దత్తత తీసుకున్న పిల్లల వయసుతో సంబంధం లేకుండా తల్లులకు 12 వారాల మాతృత్వ సెలవులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది.

# ఐసిస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు

**మొరాదాబాద్‌లో డెంటల్ విద్యార్థి అరెస్ట్**

**లక్నో,మార్చి17 :** యుపిలో టెర్రరిస్ట్ సంబంధాలు ఉన్నవారిపై దాడులు కొనసాగుతున్నాయి. నిషేధిత ఉగ్రవాద సంస్థ ఐసిస్‌తో ఆన్‌లైన్‌లో సంబంధాలున్నాయనే ఆరోపణలతో 19 ఏళ్ల వైద్య విద్యార్థిని యుపి పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భారత్‌లో పనిచేస్తున్న ఐసిస్ అనుబంధ ఆన్‌లైన్ నెట్‌వర్క్ కార్యకలాపాలపై కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా, షహరాన్‌పూర్ జిల్లాకు చెందిన హారీష్ అలీని ఆదివారం మొరదాబాద్‌లో అరెస్ట్ చేసినట్లు ఎటిఎస్ ఒక ప్రకటనలో తెలిపింది. బిడిఎస్ (డెంటిస్ట్) రెండో సంవత్సరం చదువుతున్న హారీష్ అలీ, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా ప్లాట్‌ఫారమ్‌లు మరియు సెషన్, డిస్కార్డ్ వంటి ఎన్‌క్రిప్టెడ్ అప్లికేషన్‌ల ద్వారా ఐసిస్ సభ్యులు, సానుభూతిపరులతో సంబంధాలు కలిగి ఉన్నాడని అధికారులు పేర్కొన్నారు. ఐసిస్ భావజాలాన్ని ప్రచారం చేయడానికి, దేశంలో ఉగ్రవాద సంస్థను బలోపేతం చేయడానికి వ్యక్తులను నియమించడం లక్ష్యంగా ఆన్‌లైన్ గ్రూపులను సృష్టిస్తున్నారని ఎటిఎస్ తెలిపింది. నిందితులు అల్ ఇత్తిహాద్ మీడియా ఫౌండేషన్ అనే పేరుతో ఒక ప్రత్యేక గ్రూపును కూడా నడిపారని, భారత్‌తో పాటు విదేశాల్లో ఐసిస్ నెట్‌వర్క్‌లోని వ్యక్తులతో సంబంధాలు కొనసాగించారని అధికారులు తెలిపారు. లక్నోలోని ఎటిస్ పోలీస్ స్టేషన్‌లో యుఎపిఎ మరియు బిఎన్‌ఎస్‌లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎటిఎస్ పేర్కొంది.

# ఘజియాబాద్‌లో దారుణ ఘటన

**బ్యాంక్ మేనేజర్‌రు కాల్చి చంపిన సెక్యూరిటీ గార్డ్**

**న్యూఢిల్లీ,మార్చి17 :** ఘజియాబాద్‌లో ఓ సెక్యూరిటీ గార్డు ఘాతుకానికి పాల్పడ్డాడు. సెలవులు, జీతం విషయంలో విభేదాలు రావడంతో అందరూ చూస్తుండగా బ్యాంక్ మేనేజర్‌ను కాల్చి చంపాడు. ఈ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఘజియాబాద్‌లోని పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్‌లో రవీంద్ర హుడా అనే వ్యక్తి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. అతడికి సెలవుల గురించి తరచుగా బ్యాంక్ మేనేజర్ అభిషేక్ కుమార్ (34)తో విభేదాలు తలెత్తుతుండేవి. ఎప్పుడు అడిగినా మేనేజర్ సెలవు తిరస్కరిస్తుండడంతో అతడిపై రవీంద్ర తీవ్రంగా కోపం పెంచుకున్నాడు. సోమవారం రాత్రి అభిషేక్ క్యాబిన్‌లోకి వెళ్లిన రవీంద్ర, తుపాకీతో అతడిపై కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడిన అభిషేక్‌ను ఇతర సిబ్బంది హాస్పిటల్‌కు తరలించారు. అయితే అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు వెంటనే రవీంద్రను అదుపులోకి తీసుకున్నారు. మేనేజర్ హత్యలో రవీంద్రకు సహకరించిన శిశుపాల్‌ను కూడా అరెస్ట్ చేశారు.తాను ఎప్పుడు లీవ్ అడిగినా మేనేజర్ నిరాకరించేవాడని, బ్యాంక్‌కు రాని రోజును సెలవుగా పరిగణించకుండా జీతం కట్ చేసేవాడని, ఆ కోపంతోనే అతడిని కాల్చి చంపానని పోలీసుల విచారణలో రవీంద్ర తెలిపాడు. సెలవుల విషయంలో మేనేజర్‌తో తరచుగా తనకు గొడవలు జరుగుతుండేవని చెప్పాడు. తాను కాల్పులు జరిపిన సమయంలో స్నేహితుడు శిశుపాల్ పక్కనే ఉన్నట్టు కూడా పోలీసుల విచారణలో రవీంద్ర చెప్పాడు. ఆర్మీలో పని చేసి 2018లో రిటైర్ అయిన రవీంద్ర బ్యాంక్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా జాయిన్ అయ్యాడు.

# మరోమారు భగ్గుమన్న పసిడి ధర

**సగటున పది గ్రాములపై 1200 పెరుగుదల**

**న్యూఢిల్లీ,మార్చి 17 :** గత కొంతకాలంగా తగ్గుతూ వస్తున్న పసిడి ధరలు మంగళవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.1200ల మేర పెరిగింది. వెండి ధర కూడా సగటున రూ.5 వేల మేర ఎగబాకింది. ధరలు దిగివచ్చినప్పుడు వందల్లో దిగుతూ..పెరిగితే వేలల్లో పెరగడం గమనార్హం. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,58,620లకు ఎగబాకింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే రూ.1200ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.1100ల మేర పెరిగి రూ.1,45,400కు చేరుకుంది. నగరంలో వెండి ధర రూ.4 వేల మేర పెరిగింది. కిలో వెండి ప్రస్తుతం రూ.2.8 లక్షలు పలుకుతోంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,59,820గా ఉంది. ఢిల్లీలో రూ.1,58,770 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,58,620గా ఉంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర చెన్నైలో రూ.1,46,500గా, ఢిల్లీలో రూ.1,45,550గా ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో రూ.1,45,400గా ఉంది. చెన్నైలో కిలో వెండి రూ.2.8 లక్షలకు చేరుకోగా ఇతర ప్రధాన నగరాల్లో రూ.2.75 లక్షల వద్ద కొనసాగుతోంది.

# అఫ్ఘానిస్థాన్‌లో పెను విషాదం

**కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి**

**దాడిలో 400 మంది మృత్యువాత**

**మంటల్లో చిక్కుకున్న ఆస్పత్రి భవనం**

**దాడి ఘటనను తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం**



**కాబూల్,మార్చి17 :** అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని.. ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది.

కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్గానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక్ వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు. పాకిస్థాన్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనికి తగిన గుణపాఠం చెబుతాం' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియాలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు పాక్ వైమానిక దాడి జరిపిందని అఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఎ÷-గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని ఆఎ÷-గానిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు. ఇది అఎ÷-గాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే చర్యేనని అభివర్ణించారు. కాబూల్‌లోని ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేశారని ఆఎ÷-గానిస్థాన్ చేసిన ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆస్పత్రి లక్ష్యంగా ఎటువంటి దాడులు జరపలేదని స్పష్టం చేసింది. తాలిబాన్ సైనిక స్థావరాలు, ఆయుధ గోదాములు, ఉగ్రవాద మద్దతు కేంద్రాలే లక్ష్యంగా కచ్చితమైన దాడి చేశామని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పౌరులకు, ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండానే జాగ్రత్త పడుతూనే దాడులు చేశామని స్పష్టం చేసింది.

## కాబూల్ ఆస్పత్రిపై దాడి పిరికిపంద చర్య

**అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి**

**పాక్ తీరును తీవ్రంగా తప్పపట్టిన భారత్**

**న్యూఢిల్లీ,మార్చి17 :** అఫ్గానిస్థాన్‌లోని కాబుల్ ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద, అమానుష చర్య అంటూ మండిపడింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేసింది. ఈ మే-రకు భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది. పాక్ ది అత్యంత పిరికిపంద, అమానవీయ చర్య. ఈ దారుణమైన మారణహోమాన్ని ఒక సైనిక ఆపరేషన్‌గా కప్పిపుచ్చుకునేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోంది. ఇది అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి. ఈ హేయమైన, నిర్లక్ష్యపూరిత చర్య ప్రాంతీయ శాంతి భద్రతలకు ప్రత్యక్ష ముప్పు. సరిహద్దుల ఆవల ఇలాంటి తీవ్రమైన హింసాత్మక చర్యలతో.. తమ అంతర్గత వైఫల్యాలను పాక్ ఇతరులపై నెట్టాలని చూస్తోంది. పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడికి పాల్పడటం మరింత దారుణం. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి. పాకిస్థాన్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడులను తక్షణమే అడ్డుకోవాలని భారత విదేశాంగ శాఖ తమ ప్రకటనలో పేర్కొంది. అఎ÷-గానిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ విపత్కర సమంలో ఆ దేశ ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స అందిస్తున్న కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై సోమవారం రాత్రి పాక్ వైమానిక దాడులు చేపట్టింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 400 మంది మరణించినట్లు అఫ్గానిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. దాడి కారణంగా భవనం పూర్తిగా ధ్వంసమైంది.

# కాంగ్రెస్‌లో చిచ్చు పెడుతున్నదే ఎమ్మెల్యే సంజయ్

**తనతో కలసి పనిచేయాలనడానికి ఆయన ఎవరు?**

**ఇంతకు ఆయన ఏ పార్టీకి చెందిన వారో చెప్పాలి**

**నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ బంధాన్ని తెంపే కుట్ర**

**తాను పార్టీ మారితే అందుకు కారణం సంజయ్ మాత్రమే**

**మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**జగిత్యాల,మార్చి17 :** తనను కాంగ్రెస్ నుంచి బయటకు పంపింఏందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌ను ఎవరో వెనక ఉండి ప్రోత్సహిస్తున్నారని మాజీ ఎమ్మెల్జి టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతో కలిసి పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనకు ఆఫర్ ఇచ్చాడని సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చెప్పారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు?, తనను ఎలా కలిసి రమ్మంటారని మండిపడ్డారు. నేను ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. కాంగ్రెస్‌ని వదిలిపెట్టడానికి సంజయ్ కారణం అవుతారు. సంజయ్‌ని ఎవరు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. కాంగ్రెస్‌లోని మిత్రులు ఈ విషయంలో మాట్లాడుతున్నారు. నాకు కార్యకర్తల అభిప్రాయాలు ముఖ్యం. కాంగ్రెస్ అధిష్టానంది కూడా బాధ్యతే. నేను పార్టీని వీడటంలో సంజయ్‌ది ఒక్కటే పాత్ర కాదు. ఆరు గ్యారంటీల అమల్లో జాప్యం ఉంది.. అసంతృప్తి ప్రజల్లో ఉంది. నేను పార్టీని వీడితే పార్టీ అగుతుందా?, ఒక్కడు పోతే ఆగదు. కాంగ్రెస్లోకి వచ్చిన 10 మంది ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే పరిష్కారం. పార్టీ వారిని దూరం పెడుతుందా?. అలా అయితే కాంగ్రెస్లో సమస్యకు పరిష్కార మార్గం వచ్చినట్టే' అని జీవన్ రెడ్డి సూచించారు. సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని స్పీకర్ అంటున్నారని.. కాంగ్రెస్‌లో కలిసి పనిచేయాలని సంజయ్ అంటున్నారన్నారు. తనకు ఆఫర్ ఇవ్వడానికి సంజయ్ ఎవరు? అని.. తాను పార్టీ వీడతానని ఆయనకు చెప్పానా? అని ప్రశ్నించారు. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా? అని.. తమ పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయే అని జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అసెంబ్లీ లాబీల్లో చేసిన వ్యాఖ్యలపై జీవన్ రెడ్డి స్పందించారు. 'జగిత్యాల ఎమ్మెల్యే తనతో కలిసి పనిచేయాలని నాకు ఆఫర్ ఇచ్చారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు.. నన్ను ఎలా కలిసిరమ్మంటున్నారు. స్పీకర్ ఏమో సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని అంటారు.. సంజయ్ ఏమో కాంగ్రెస్‌లో కలిసి పని చేయాలని అంటారు. సంజయ్ ఎవరు నాకు ఆఫర్ ఇవ్వడానికి?. నేను పార్టీ వీడతనాని ఆయనకు చెప్పానా?. వీడాలని కోరుకోవడం లేదని ఎలా అంటారు?. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా?. మా పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయ్. ఏ పార్టీనో ముందు నువ్వు తేల్చి చెప్పు సంజయ్ అంటూ జీవన్ రెడ్డి ప్రశ్నలు కురిపించారు. నువ్వు ఎవరు కలిసి పనిచేయాలని అంటావు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం ఎంత బాధగా ఉంటది?. ఎంత బాధ ఎంత ఇబ్బందిగా ఉంటే పార్టీ వీడాలనే నిర్ణయం తీసుకుంటామో అర్థం చెస్కోవాలి' అని జీవన్ రెడ్డి అన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితం నాది. బలహీన వర్గాల మహిళకు కేటాయించిన చైర్మన్ సీట్ నుంచి అడబిడ్డను దించేశావు. సంజయ్ చదువుకున్న వాడు, చట్టం కూడా తెలుసు. జగిత్యాల అభివృద్ధి కోసం అని 20 నెలలుగా చెబుతున్నారు. యావర్ రోడ్డు విస్తరణ ఏమైంది సంజయ్. యావర్ రోడ్డు విస్తరణ అభివృద్ధిలో భాగం కాదా?. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మౌలిక సదుపాయాలు అభివృద్ధిలో లేవా?. నేను తీసుకునే ప్రతీ నిర్ణయం రాజ్యాంగ బద్దంగా ఉంటుంది. రాజ్యాంగాన్ని పాటించని వ్యక్తి నాకు నీతులు చెప్తున్నాడు. నేను కాంగ్రెస్లోనే ఉండాలని అనుకుంటున్నా. కానీ ఉండే పరిస్థితులు లేకపోతే ఏమి చేస్తాం. ఇంట్లో వుడుము వస్తే ఇల్లు ఇడిచి పెడతాం.. అలాగే సంజయ్ ఉడుము లాగా వచ్చి కాంగ్రెస్లో చేరాడు. ప్రజలు ఎవరికి ఏ బాధ్యత ఇస్తే అది నిర్వర్తించాలి. ప్రజలు ఇచ్చిన బాధ్యత నిర్వర్తించకుండా ఉంటే వారు అనర్హుడు' అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.

# కేంద్ర నిధుల కోసం పోరాడండి

**విభజన హామీల కోసం పట్టుపట్టండి**

**ఎంపీలతో జితేందర్ రెడ్డి ప్రత్యేక సమావేశం**

**న్యూఢిల్లీ,మార్చి17 :** ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి అందుబాటులో ఉన్న ఎంపీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఎంపీలు కేంద్రం నుంచి నిధులు రాబట్టేలా కృషి చేయాలని సూచనలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అద్వైత్ కుమార్ సింగ్ ఐఏఎస్ నూతనంగా సెక్రెటరీ కోఆర్డినేషన్ హోదాలో నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్ గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం సాయంత్రం ఈ సమావేశం జరిగింది. సమావేశంలో కీలక అంశాలపై చర్చ జరిగింది. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కులపై ప్రత్యేక చర్చ జరిగింది. ముఖ్యంగా విభజన హామీల అమలు, తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలపై ఏ.పీ. జితేందర్ రెడ్డి.. ఎంపీలకు వివరించారు. అలాగే ఎంపీల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారి నుంచి సలహాలు స్వీకరించారు.



వీలైనంత వరకు తెలంగాణ ప్రజలకు మేలు జరిగేలా ఎంపీలు కృషి చేయాలని సూచించారు. కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర కీలక అంశాలపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. వీలైనంత త్వరగా పెండింగ్ సమస్యలు పరిష్కారం అయ్యేలా ఎంపీలు కృషి చేయాలని ఏ.పీ. జితేందర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో ఎంపీలు డా.మల్లు రవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, రెసిడెంట్ కమిషనర్ డా.శశాంక్ గోయల్, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, తెలంగాణ భవన్ అధికారులు పాల్గొన్నారు.

# విరాట్, రోహిత్‌తో విభేదాలు

## మౌనం వీడిన గౌతమ్ గంభీర్



సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలతో తనకు విభేదాలు ఉన్నాయంటూ జరుగుతున్న ప్రచారంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. సరైన ఉద్దేశంతో తీసుకునే తప్పుడు నిర్ణయాలను అంగీకరించవచ్చని, కానీ తప్పుడు ఉద్దేశంతో ఏదీ జరగకూడదని ఆయన స్పష్టం చేశాడు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతీ ఆరోపణకు తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నాడు. 'రాయ్ స్పోర్ట్స్' నిర్వహించిన 'ట్రైల్‌బ్లేజర్స్' కార్యక్రమంలో గంభీర్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా "విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి సీనియర్ ఆటగాళ్లకు మీరు వ్యతిరేకం అనే ప్రచారాన్ని ఎలా ఎదుర్కొంటారు?" అని ఒకరు ప్రశ్నించారు. దీనికి గంభీర్ బదులిస్తూ.. "నేను కూడా మనిషినే. తప్పులు చేసే అవకాశం నాకు కూడా ఇవ్వాలి. గత 18 నెలల్లో నేను కూడా తప్పులు చేసి ఉండొచ్చు. దాన్ని అంగీకరించడానికి నేను వెనుకాడను" అన్నాడు. "కానీ నేను ఒక్కటే నమ్ముతాను. సరైన ఉద్దేశంతో తీసుకున్న తప్పుడు నిర్ణయం ఆమోదయోగ్యమే. కానీ, తప్పుడు ఉద్దేశంతో తీసుకున్న తప్పుడు నిర్ణయం మా డ్రెస్సింగ్ రూమ్‌లో కుదరదు" అని గంభీర్ పేర్కొన్నాడు. డ్రెస్సింగ్ రూమ్‌లోని ప్రతి ఒక్కరితో తాను నిజాయతీగా ఉన్నంతకాలం, వారి కళ్లలోకి సూటిగా చూసి మాట్లాడగలిగి నంత కాలం తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్నట్లే భావిస్తానని తెలిపాడు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతిదానికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం తనకు లేదని ఆయన స్పష్టం చేశాడు.



## నా స్థానంలో అతడిని తీసుకున్నప్పుడే నా టైమ్ ముగిసిందని అర్థమైంది: అశ్విన్

టీమిండియా మాజీ స్టార్ ఆల్‌రౌండర్, దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన టెస్ట్ క్రికెట్ రిటైర్మెంట్‌పై సంచలన విషయాలు వెల్లడించాడు. తన కంటే జూనియర్, తక్కువ అనుభవం ఉన్న వాషింగ్టన్ సుందర్‌కు తుది జట్టులో అవకాశం దక్కిన రోజే, భారత జట్టులో తన సమయం ముగిసిందని గ్రహించినట్లు స్పష్టం చేశాడు. 2024లో జరిగిన ఆస్ట్రేలియా పర్యటనే తన కెరీర్‌లో కీలక మలుపు అని, అప్పుడే రిటైర్మెంట్ గురించి ఆలోచించినట్లు తెలిపాడు. మంగళవారం కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో అశ్విన్ ఈ విషయాలను పంచుకున్నాడు. "2024 ఆస్ట్రేలియా పర్యటనలో పెర్త్ వేదికగా జరిగిన టెస్టులో నేను జట్టులో సీనియర్ బౌలర్‌ను. కానీ ఆ మ్యాచ్‌లో నాకు బదులుగా వాషి (వాషింగ్టన్ సుందర్) ఆడాడు. ఆ క్షణంలోనే భారత జట్టులో నా సమయం ముగిసిందని నాకు పూర్తిగా అర్థమైంది" అని అశ్విన్ భావోద్వేగంగా గుర్తుచేసుకున్నాడు. ఆ సిరీస్ మ-ంగిశాక, బ్రిస్బేన్ టెస్టు అనంతరం అశ్విన్ అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అయితే, అదే సిరీస్ తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కూడా సుదీర్ఘ ఫార్మాట్ నుంచి వైదొలగడంతో పెద్ద దుమారం రేగింది. జట్టు యాజమాన్యం సీనియర్లను బలవంతంగా రిటైర్మెంట్ వైపు నెడుతోందంటూ అప్పటి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై సోషల్ మీడియాలో తీవ్రమైన ట్రోలింగ్, విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వివాదంపై అశ్విన్ స్పందిస్తూ, ఆ వాదనలను తోసిపుచ్చాడు. కోచ్ గంభీర్‌కు మద్దతుగా నిలిచాడు. "నాకు గౌతమ్ అంటే ఇష్టం. అతడి విధానాలపై భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు, కానీ జట్టు ప్రయోజనాలకే అతడు తొలి ప్రాధాన్యం ఇస్తాడు. వ్యక్తిగత ప్రదర్శనలకు కాకుండా జట్టుకే క్రెడిట్ ఇస్తాడు. గంభీర్ లోని ఆ లక్షణం నాకు ఎంతో ఇష్టం" అని అశ్విన్ పేర్కొన్నాడు. భారత క్రికెట్ అంటే కేవలం ఇద్దరు ముగ్గురు ఆటగాళ్లు మాత్రమే కాదని, అంతకుమించి అని అశ్విన్ వ్యాఖ్యానించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, "మాలో గొప్ప విషయం ఏమిటంటే, ఎవరూ ఒకరినొకరు నిందించుకోలేదు. దేశం గర్వపడేలా భారత్ గెలవాలన్నదే మా అందరి ఏకైక లక్ష్యం" అని తెలిపాడు. టెస్టుల్లో 500కు పైగా వికెట్లు పడగొట్టిన అశ్విన్, ప్రస్తుతం పరివర్తన దశలో ఉన్న భారత టెస్ట్ జట్టు ఎదుర్కొంటున్న సవాళ్లపై కూడా తన విశ్లేషణను పంచుకున్నాడు. "జట్టు ఇప్పుడు పరివర్తన దశలో ఉంది. స్పిన్‌ను ఎదుర్కోవడం ఒక సమస్యే అయినా, బ్యాటింగ్ అంత పెద్ద ఆందోళన కలిగించే అంశం కాదు. మనం మంచి బ్యాటర్లను తయారుచేసుకోగలం. కానీ, బౌలింగ్ విభాగం బ్యాటింగ్ అంత ప్రభావవంతంగా లేకపోవడమే అసలైన ఆందోళన" అని తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.




# సన్‌రైజర్స్ కెప్టెన్‌గా ఇషాన్ కిషన్?

ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభానికి ముందే సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) జట్టులో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఆస్ట్రేలియా స్టార్ పేసర్, రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ ఫిట్‌నెస్‌పై స్పష్టత లేకపోవడంతో టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌ను కెప్టెన్‌గా నియమించే అవకాశం ఉంది. కమిన్స్ అందుబాటులో లేని పక్షంలో జట్టును నడిపించేందుకు ఇషాన్ కిషన్ 'అత్యంత అనువైన వ్యక్తి' అని ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం భావిస్తోంది.

2025-26 యాషెస్ సిరీస్ సమయంలో పాట్ కమిన్స్ తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి అతడు మైదానంలోకి దిగలేదు. ఐపీఎల్ నాటికి ఆయన కోలుకుంటాడా లేదా అనే విషయంపై ఫ్రాంచైజీకి ఇప్పటివరకు ఎటువంటి సమాచారం అందలేదు. ఈ నేపథ్యంలోనే ఇషాన్ కిషన్‌కు బాధ్యతలు అప్పగించాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్ 2026లో ఇషాన్ కిషన్ అద్భుత ఫామ్‌ను కనబరిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో హాఫ్ సెంచరీ చేయడంతో పాటు, పాకిస్థాన్, నమీబియా మ్యాచ్‌ల్లో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులను అందుకున్నారు. భారత్ తరపున రెండో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. 2024లో దేశీయ క్రికెట్ పట్ల అశ్రద్ధ వహించాడనే కారణంతో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయిన ఇషాన్, ఆ తర్వాత పట్టుదలతో పోరాడాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో కెప్టెన్‌గా ఝార్ఖండ్‌ను విజేతగా నిలిపి, మళ్లీ జాతీయ జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చాడు.

# అది విధిరాత.. ఒక అద్భుతం

## ఈడెన్ టెస్టు విజయంపై గంగూలీ

భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఒక అద్భుత అధ్యాయంగా నిలిచిపోయిన 2001 ఈడెన్ గార్డెన్స్ టెస్టు జరిగి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆనాటి హీరోలు తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆస్ట్రేలియాపై చారిత్రాత్మక విజయంలో కీలక పాత్ర పోషించిన హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్, వెంకటేశ్ ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొనగా, అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ వర్చువల్‌గా చేరాడు. ఈ విజయంపై గంగూలీ మాట్లాడుతూ.. "అది విధిరాత. ఒక అద్భుతమైన కథలాంటిది. ఆ విజయం కోసం నా దగ్గర ప్రత్యేకమైన వ్యూహమేమీ లేదు. అది నేను చేసింది కాదు. దానంతట అదే జరిగిపోయింది" అని వ్యాఖ్యానించాడు. ఆ మ్యాచ్ హీరో హర్భజన్ సింగ్ మాట్లాడుతూ.. "నా తల్లిదండ్రుల వల్ల నేను ఈ ప్రపంచంలోకి వచ్చాను. కానీ, ఈడెన్ గార్డెన్స్ లేకపోతే నేను ఏమయ్యేవాడినో నాకు తెలియదు" అని భావోద్వేగానికి గురయ్యాడు. అనిల్ కుంబ్లే గాయపడటంతో తనకు అవకాశం వచ్చిందని, వికెట్లు తీయగల బౌలర్ కావాలని కోచ్ జాన్ రైట్ భావించగా, గంగూలీ పట్టుబట్టి తనను



జట్టులోకి తీసుకున్నాడని భజ్జీ గుర్తుచేసుకున్నాడు. ఆ మ్యాచ్‌లో నాలుగో రోజు ఆట గురించి జహీర్ ఖాన్ మాట్లాడుతూ.. "ఆ రోజు ఒక్క వికెట్ కూడా కోల్పోకూడదని మేనేజర్ చేతన్ చౌహాన్ మాతో అన్నారు. లక్ష్మణ్, ద్రవిడ్ బ్యాటింగ్ చేసిన తీరు అద్భుతం. ఓటమి అంచున ఉన్న జట్టును ఓడిపోలేని స్థితికి తీసుకొచ్చారు" అని తెలిపాడు. ఐదో రోజు రాహుల్ ద్రవిడ్, శివ సుందర్ దాస్, రమేశ్ పట్టిన క్యాచ్‌లు విజయంలో కీలకపాత్ర పోషించాయని భజ్జీ అన్నాడు. ఇక, వెంకటేశ్ ప్రసాద్ తాను క్యాచ్ వదిలేసిన క్షణాలను గుర్తుచేసుకుంటూ.. "ప్రేక్షకుల అరుపుల వల్ల క్యాచ్ మిస్ చేశాను. టీ విరామ సమయంలో నాకు నరకం కనిపించింది. పదేపదే టీవీలో అదే చూపించడంతో చాలా బాధపడ్డాను" అని తెలిపాడు. కెప్టెన్‌గా గంగూలీ ఎంతో గొప్పవాడని, తాను ఆడిన కెప్టెన్లలో ఉత్తముడని హర్భజన్ ప్రశంసించాడు. గంగూలీ అందరికీ అందుబాటులో ఉండేవాడని జహీర్ ఖాన్ అన్నాడు.

# రంజాన్ మాసంలో మారణహోమం..

## పాక్‌పై రషీద్ ఖాన్ ఆగ్రహం



ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌పై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని నింపాయి. కాబూల్‌లోని ఓ పునరావాస కేంద్రంపై జరిగిన ఈ దాడిలో మృతుల సంఖ్య 400కి చేరినట్లు ఆఫ్ఘన్ ప్రభుత్వం ధ్రువీకరించింది. మరో 250 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ దారుణ ఘటనపై ఆఫ్ఘనిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇది స్పష్టంగా వార్ క్రైమ్ అని మండిపడ్డాడు. ఈ ఘటనపై రషీద్ ఖాన్ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వేదికగా పోస్ట్ పెట్టాడు. "కాబూల్‌లో పాకిస్థాన్ వైమానిక దాడుల వల్ల అమాయక పౌరులు మరణించారన్న వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. పౌరుల ఇళ్లు, విద్యా సంస్థలు, వైద్యశాలలను లక్ష్యంగా చేసుకోవడం, అది ఉద్దేశపూర్వకంగా అయినా లేదా పొరపాటున జరిగినా యుద్ధ నేరమే అవుతుంది. పవిత్ర రంజాన్ మాసంలో మానవ ప్రాణాలంటే ఏమాత్రం లెక్కలేకుండా ప్రవర్తించడం వికారం పుట్టిస్తోంది" అని పేర్కొన్నాడు. ఈ చర్య కేవలం విద్వేషాన్ని, విభజనను మాత్రమే పెంచుతుందని రషీద్ తెలిపాడు. "ఈ దారుణంపై ఐక్యరాజ్యసమితి, ఇతర మానవ హక్కుల సంస్థలు సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులను శిక్షించాలని నేను కోరుతున్నాను. ఈ కష్టకాలంలో నేను నా ఆఫ్ఘన్ ప్రజలతోనే ఉంటాను. మనం కోలుకుంటాం, ఒక దేశంగా మళ్లీ నిలబడతాం" అని తన పోస్టులో రాసుకొచ్చాడు.

### నబీ తీవ్ర ఆవేదన

ఈ దాడిపై ఆఫ్ఘన్ ఆల్‌రౌండర్ మహ్మద్ నబీ కూడా తీవ్రంగా స్పందించాడు. "ఈ రాత్రి కాబూల్‌లోని ఆసుపత్రిలో ఆశలు ఆవిరైపోయాయి. చికిత్స కోసం వచ్చిన యువకులను పాకిస్థాన్ సైనిక పాలన బాంబులతో హత్య చేసింది. తల్లులు గేట్ల వద్ద తమ కుమారుల పేర్లను పిలుస్తూ ఎదురుచూశారు. రంజాన్ 28వ రాత్రి వారి జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోయాయి" అంటూ నబీ ఆవేదనతో కూడిన పోస్ట్ చేశాడు. ఆఫ్ఘన్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకారం ఈ దాడి మాదకద్రవ్యాల బాధితులకు చికిత్స అందించే పునరావాస ఆసుపత్రిపై జరిగింది.

# టీ20 గ్రేటెస్ట్ ప్లేయర్ ఎవరో చెప్పిన డివిలియర్స్

టీ20 క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాడు (GOAT) ఎవరనే చర్చకు దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ ఒక ఆసక్తికరమైన ముగింపు ఇచ్చాడు. తనతో పాటు విరాట్ కోహ్లీ, క్రిస్ గేల్ వంటి దిగ్గజ బ్యాటర్లు రేసులో ఉన్నప్పటికీ, డివిలియర్స్ మాత్రం ఒక బౌలర్‌ను ఎంచుకోవడం విశేషం. డివిలియర్స్ అభిప్రాయం ప్రకారం, టీ20 చరిత్రలో జస్‌ప్రీత్ బుమ్రా అత్యుత్తమ ఆటగాడు. ఈ ఎంపిక వెనుక ఉన్న కారణాలను వివరిస్తూ... "కొత్త బంతి అయినా, పాత బంతి అయినా, ఆఖరికి సూపర్ ఓవర్ అయినా సరే.. బుమ్రా చేతికి బంతి ఇస్తే మ్యాచ్ గెలిపిస్తాడు. ఏ సమయంలోనైనా వికెట్లు తీయగల అతని నిలకడ అమోఘం" అని




కొనియాడాడు. "కానీ అతను నాకు బౌలింగ్ చేయనంత వరకు మాత్రమే.." అంటూ చమత్కరించారు. మరోవైపు, పాకిస్థాన్ సెలెక్టర్, మాజీ పేసర్ ఆకిబ్ జావేద్ బుమ్రాపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విమర్శలకు దారి తీశాయి. బుమ్రా బౌలింగ్ యాక్షన్ భిన్నంగా ఉండటం వల్లే బ్యాటర్లకు లయ దొరకదని చెబుతూ.. బుమ్రాను మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారిఖ్‌తో పోల్చారు. "ఫాస్ట్ బౌలింగ్‌లో బుమ్రా ఒక ఉస్మాన్ తారిఖ్ లాంటివాడు" అని ఆయన అనడంపై క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు. ప్రపంచ స్థాయి పేసర్‌ను ఒక సాధారణ స్పిన్నర్‌తో పోల్చడమేంటని నెటిజన్లు ఆకిబ్‌ను ట్రోల్ చేస్తున్నారు.

# వృద్ధుల, దివ్యాంగుల ఆశ్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**కరీంనగర్:** కిసాన్‌నగర్‌లోని ప్రభుత్వ వృద్ధుల, దివ్యాంగుల ఆశ్రమాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధుల నివాస గదులు, వంటగది, తాగునీటి వసతి, మరుగుదొడ్లను పరిశీలించారు. గీజర్లు, శుద్ధ జల యంత్రాల పనితీరును కూడా తనిఖీ చేశారు. అనంతరం ఆశ్రమంలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులతో మాట్లాడి భోజనం నాణ్యత, వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన దివ్యాంగులకు ట్రైసైకిళ్లను మరమ్మతు చేయించి అందజేయాలని, చేతికర్రలు ఇవ్వాలని దివ్యాంగుల శాఖ అధికారులను ఆదేశించారు. ఆశ్రమంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి మరమ్మతులు చేసి పెయింటింగ్ పనులు చేపట్టాలని సూచించారు. వృద్ధులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆశ్రమంలో డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సూపరింటెండెంట్ నర్మద, వార్డెన్ రాధిక పాల్గొన్నారు.

# ఉగాది కవి సమ్మేళనం ఘనంగా నిర్వహణ



కరీంనగర్: కవులు, రచయితలు సమాజానికి మార్గదర్శకులని కరీంనగర్ ఆర్డీవో కే. మహేశ్వర్ పేర్కొన్నారు. సమాజంలో జరిగే అనేక సంఘటనలకు సున్నిత మనసుతో స్పందించి కవిత్వంగా ఆవిష్కరించేవారే కవులని అన్నారు. సమైక్య సాహితీ, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక భగవతి పాఠశాలలో నిర్వహించిన పరాభవ నామ సంవత్సర ఉగాది కవి సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కవి సమ్మేళనంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ కవిత్వాన్ని వినిపించడం విశేషమని, కవులు ఎల్లప్పుడూ సమాజ హితాన్ని కోరుకుంటారని తెలిపారు. సంస్థ అధ్యక్షుడు మాడిశెట్టి గోపాల్ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహిస్తూ కవులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ రాజిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడే మాటలో ప్రేమ ఉండాలని, చేసే పనుల్లో సేవ భావం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఈ. సింగంరాజు, గాలిపెల్లి వెంకట్ మాట్లాడారు. భగవతి పాఠశాలల అధినేత బి. రమణరావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గంద్ర లక్ష్మణరావు, సాహితీ గౌతమి అధ్యక్షుడు నంది శ్రీనివాస్, కెప్టెన్ బి. మధుసూదన్ రెడ్డి, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు గాజుల రవీందర్, ఎస్. వేణు శ్రీ తదితరులు అతిథులుగా హాజరై తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ కవితలు వినిపించారు. కాండూరి వెంకటేశ్వర్లు పంచాంగ శ్రవణం చేశారు. దాదాపు 50 మంది కవులు తమ కవితలు వినిపించారు. అనంతరం కవులందరికీ సర్టిఫికెట్‌లు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమానికి హాజరైన వారికి ఉగాది పచ్చడి, భక్ష్యాలను పంపిణీ చేశారు. సంస్థ మహిళా ప్రతినిధి నీలగిరి అనిత వందన సమర్పణ చేశారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగాహన కార్యక్రమం



కరీంనగర్: 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం, రామగుండం ఆధ్వర్యంలో "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" పై అవగాహన కార్యక్రమం కరీంనగర్‌లోని మానేరు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ బి. భిక్షపతి పాల్గొని ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే హానికర ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. ప్లాస్టిక్ వినియోగం భూమి, నీరు మరియు జీవ వ్యవస్థలపై కలిగించే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు పాటించాల్సిన నియమాలు, ప్రత్యామ్నాయ మార్గాలను వివరించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి రావు, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ ఇంజనీర్ బి. భిక్షపతి, వారి కార్యాలయ సిబ్బంది, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగాది వేడుకలకు సిద్ధమైన శ్రీ మహాశక్తి దేవాలయం



కరీంనగర్, మార్చి 18: కరీంనగర్ నగరంలోని శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల మహిమాన్విత క్షేత్రమైన శ్రీ మహాశక్తి దేవాలయం తెలుగు నూతన సంవత్సరం శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకల కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేశారు. శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి దివ్య ఆశీస్సులతో ఉగాది మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం తెల్లవారుజామున 4.30 గంటలకు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజలు, విశేష అలంకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుండి ఉగాది పచ్చడిని అమ్మవారికి నివేదించి భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేయనున్నారు. సాయంత్రం 6 గంటలకు వేద పండితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించనున్నారు. కొత్త సంవత్సరానికి సంబంధించిన పంచాంగ విశేషాలు, రాశి ఫలాలను ఈ సందర్భంగా తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమానికి హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఉగాది వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఉగాది పర్వదిన వేడుకలకు భక్తులు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్ల ఆశీర్వాదాలు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్: నగరంలో వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నగరంలోని పలు డివిజన్లు, ప్రధాన రహదారుల్లో పర్యటించి వీధి దీపాల పరిస్థితిని పరిశీలించారు. వెలుగులు సరిగా లేని ప్రాంతాలను తనిఖీ చేసి నిర్వహణపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా అన్ని వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వెలగని ప్రాంతాల్లో వెంటనే కొత్త లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీధి దీపాల నిర్వహణపై ఇంజనీరింగ్ అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రాజ్‌కుమార్, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



కరీంనగర్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ ఫంక్షన్ ప్యాలెస్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు మానవ శ్రేయస్సుకు ఎంతో విలువైనవని ఆయన అన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్ష ఆత్మశుద్ధికి దారి తీస్తుందని, వారి జీవితాల్లో విజయాలను అందిస్తుందని పేర్కొన్నారు. సమాజానికి సేవ చేస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వీఎన్ఆర్ ఫౌండేషన్ ప్రారంభం నుండి ప్రతి సంవత్సరం ఇఫ్తార్ విందు నిర్వహించే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, సమాజ శ్రేయస్సు కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, పలువురు ముస్లిం మత పెద్దలు, మైనార్టీ కార్పొరేటర్లు మరియు నాయకులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ



కరీంనగర్, మార్చి 18: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం కింద శిక్షణ పూర్తిచేసుకున్న లబ్ధిదారులకు మంగళవారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరులో రూరల్ మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు టూల్ కిట్లలో భాగంగా రూ.15 వేల విలువైన కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మంది సంప్రదాయ వృత్తిదారులు లబ్ధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. 18 రకాల సంప్రదాయ వృత్తులకు చెందిన వారికి శిక్షణ, సర్టిఫికెట్, రూ.3 లక్షల వరకు రుణ సదుపాయం, టూల్ కిట్లను ఈ పథకం ద్వారా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విశ్వకర్మ యోజన పథకం సంప్రదాయ కులవృత్తులను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులవృత్తులకు చేయూతనందిస్తూ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కరీంనగర్‌లో ఈ పథకం అమలు కోసం కృషి చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు మాడ వెంకటరెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, కొమురయ్య, గ్రామ సర్పంచ్ సాయల్ల శ్రావణి, మహేందర్, కొత్తకొండ దీపక్ తేజ, మైనారిటీ మోర్చా అధ్యక్షుడు అఫ్రోజ్, బూత్ అధ్యక్షులు ఆవుల రాజు, వరి అజయ్, సాయిల్ల వినయ్, బీజేపీ నాయకులు దావు సంతోష్, మోహన్ రెడ్డి, హరికృష్ణారెడ్డి, శ్రీనివాస్, హరీష్, వెంకటేష్, సచిన్ సంజయ్, వేణు, మదన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన నిర్వహణకు కమిటీ ఏర్పాటు



కరీంనగర్, మార్చి 18: సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో హిందూ సమ్మేళనం నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి లి"శ్రీ యజ్ఞవరాహస్వామి హిందూ సమ్మేళన సమితి"లిగా నామకరణం చేశారు. పుర ప్రముఖుడు చందా సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో అధ్యక్షుడిగా చొల్లేటి రమేష్, కార్యదర్శిగా గాబూట్ల పవన్ కుమార్, కోశాధికారిగా గంద్ర సత్యనారాయణ, మహిళా ప్రముఖురాలిగా బండపల్లి ఉదయ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విభాగ్ సహ వ్యవస్థాప్రముఖ్ దావులూరి మురళీధర్ మాట్లాడుతూ హిందూ సమ్మేళన ప్రాముఖ్యత, నిర్వహణ అవసరం గురించి వివరించారు. సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలను బలపరచడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు చొల్లేటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బస్తీ ప్రముఖ్ కూనాడి రాంరెడ్డి, మండల కార్యవాహ మాదాసు విక్రమ్, మండల వ్యవస్థాప్రముఖ్ తాడెం ఐలయ్య, శాఖా కార్యవాహ ఎం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్

**న్యూఢిల్లీ,మార్చి17 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. నేరుగా ఏఐసీసీ నూతన కార్యాలయం 'ఇందిరా భవన్'లో జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. భేటీలో తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఇకపోతే తాజా రాజకీయాలతో పాటు, వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలపైనా చర్చించారని తెలుస్తోంది. తెలంగాణ నుంచి కూడా పలువురు నేతలు ప్రచారంలో పాల్గొనబోతున్నారు.

# మద్దతు ధరకే మక్కల కొనుగోలు

## రైతులు ఆందోళన చెందవద్దు

## మంత్రి పొన్నం ప్రభాకర్

## హుస్నాబాద్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



హుస్నాబాద్, జనత న్యూస్:మొక్కజొన్న రైతుల సౌకర్యార్థం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ విషయాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.మొక్కజొన్న కొనుగోలు విషయంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడినట్లు ఆయన చెప్పారు. రైతులు పండించిన పంట అమ్మకంలో ఇబ్బందులు లేకుండా కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరగా, మంత్రి తుమ్మల వెంటనే స్పందించి హుస్నాబాద్ మార్కెట్ యార్డులో కొనుగోళ్లకు అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు.ఈ మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మీ, బొలిశెట్టి శివయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్ అధికారులు కలిసి కొనుగోళ్లను ప్రారంభించారని మంత్రి అన్నారు.జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే పూర్తిస్థాయిలో మొక్కజొన్న కొనుగోలు చర్యలు చేపడతామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఎల్‌ఎండీ వెంకటేశ్వర ఆలయంలో చోరీ

## రూ.10లక్షల విలువైన ఆభరణాలు చోరీ

## పరిశీలించిన పోలీసులు, క్లూస్ టీం



తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీ కాలనీలోని శ్రీ పద్మావతి సహిత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలోని స్వామి, అమ్మవారల దర్వాజలను ధ్వంసం చేసి లోనికి ప్రవేశించిన దుండగులు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఆలయ గోడపై నుండి లోనికి ప్రవేశించిన దుండగులు ఆలయంలో ఉన్న గడ్డపారతో తాళంలను ధ్వంసం చేశారు. వెంకటేశ్వర స్వామి గర్భగుడి, లక్ష్మీ అమ్మవార్ల గర్భగుడితోపాటు గోదా దేవి అమ్మవార్ల గర్భగుడి డోర్లను ధ్వంసం చేసి లోనికి ప్రవేశించారు. వెంకటేశ్వర స్వామి ఆలయ గర్భ గుడికి ఉన్న ఇంటర్నల్ తాళంను సైతం ధ్వంసం చేసి చోరీకి పాల్పడినారు. ఆలయంలోకి ప్రవేశించిన గుర్తు తెలియని దుండగులు బంగారు, వెండి వస్తువులను ఎత్తుకెళ్లినట్లు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తెలిపారు. వెంకటేశ్వర స్వామి వారి కుంభ కిరీటం, చక్రం, శంఖం, చశరాఖీలు మూడు, అర్ఘ్య పాత్ర, పద్మావతి రెండు మొగ్గలు, రెండు హస్తములు, గోదా దేవి కొప్పు, చిలుక, హస్తము, పద్మావతి పుస్తెలు ఎత్తుకెళ్లినట్లు ఆలయ అర్చకులు గోవర్ధన వెంకటాచార్యులు, శ్రీకాంతచార్యులు తెలిపారు. మంగళవారం వేకువజామున ఆలయాన్ని శుభ్రం చేసేందుకు వచ్చిన పని వారు తాళాలు ధ్వంసం చేసిన ఉన్నట్లు గుర్తించి వెంటనే అర్చకులకు తెలిపారు. అక్కడికి చేరుకున్న అర్చకులు సమాచారాన్ని ఆలయ కమిటీ చైర్మన్ మారం జగదీశ్వర్ కి, ప్రతినిధులు రవీందర్ రెడ్డి, పోలు కిషన్ కి ఫోన్ ద్వారా తెలిపారు. కమిటీ ప్రతినిధులు తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, ఎస్సై అన్వర్ తోపాటు స్థానిక పోలీసులకు సమారాచం అందించారు. పోయిన వస్తువుల విలువ సుమారు రూ.10 లక్షల వరకు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

పోలీసుల సమాచారం మేరకు ఆలయానికి క్లూస్ టీం సభ్యులు చేరుకుని వేలిముద్రలను సేకరించారు. అనంతరం డాగ్ స్క్వాడ్ ను రప్పించినా అప్పటికే చాలా మంది అక్కడ తిరుగడంతో ఉపయోగపడలేదని పోలీసులు తెలిపారు. కాగా ఆలయంలో, ఆలయ పరిసరాల్లో సైతం సీసీ కెమెరాలు లేకపోవడంతో పోలీసులు బయట సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఇప్పటికైనా తప్పనిసరిగా ఆలయాల్లో, ఇండ్లు, ఆఫీసులు, ఇతర ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.

# కాంగ్రెస్ హామీల అమలులో విఫలం: బీజేపీ ఆందోళన



హుస్నాబాద్,జనత న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు మండల రెవెన్యూ అధికారికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, పెన్షన్లు, రైతు భరోసా వంటి కీలక హామీలు అమలు కాలేదని విమర్శించారు. రైతులకు ఎకరాకు రూ.6,000 పెట్టుబడి సాయం అందలేదని, పింఛన్ల మంజూరులో జాప్యం జరుగుతోందని తెలిపారు.గృహ నిర్మాణ పథకం, భూ సమస్యల పరిష్కారం, మౌలిక సదు-పాయాల కల్పనలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.అర్హులైన లబ్ధిదారులకు వెంటనే పథకాలు అమలు చేయాలని, ధృవీకరణ పత్రాల జారీ వేగవంతం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్, నాయకులు కుంట మల్లయ్య, బి బాలరాజ్, కన్నె శంకర్, భాషవేణి వెంకటేష్, రత్నాకర్ రెడ్డి, వంగ శ్రీనివాస్ రెడ్డి,పుట్ట కొమురయ్య, మొరుగు రవీందర్, గంటల రాజేందర్, కొన్నబోయిన నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి ఏఎంసి పాలకవర్గ సమావేశం



జనత న్యూస్ బెజ్జంకి : మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనంలో మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించినట్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశంలో వచ్చే సీజన్లో నిర్వహించే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు కావలసిన పరికరాలను సకాలంలో సమకూర్చుకోవాలని తీర్మానం చేసినట్లు చైర్మన్ పులి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకటయ్య, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పులి సంతోష్ గౌడ్, బోనాల మల్లేశం, పుల్లపోచయ్య, బండిపెల్లి రాజు గౌడ్, నరసయ్య, చంద్రారెడ్డి, న్యాలపట్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



హుస్నాబాద్,జనత న్యూస్: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం మొక్కజొన్నకు క్వింటాకు రూ. 2,400 మద్దతు ధర నిర్ణయించినట్లు వెల్లడించారు. రైతులు తమ ఉత్పత్తులను నిబంధనల ప్రకారం కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య,ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, ఏఎంసీ వైస్ చైర్మన్ బంక చందుతో పాటు మార్కెట్ కమిటీ సభ్యులు, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజల చమురు, గ్యాస్ కష్టాలను పట్టించుకోవడం లేదు

## సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్.



జనత న్యూస్ బెజ్జంకి : మిడిల్ ఈస్ట్ లో జరుగుతున్న యుద్ధ వాతావరణం కారణంగా భారత ప్రజలు చమురు గ్యాస్ వంటి నిత్యవసరల కోసం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల ఇబ్బందులకు కేంద్రంలోని బిజెపి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విదేశాంగ విధానమే కారణమని, బెజ్జంకి మండల సిపిఐ కార్యదర్శి బోనగిరి రూపేష్ మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రష్యా వంటి మంచి మిత్రదేశాన్ని కాదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ట్రాప్ లో ప్రధాని మోదీ పడ్డారని , తద్వారా అధిక ధరలకు నిత్యవసర వస్తువులు నూనెలు, పెట్రోల్, గ్యాస్ వంటి వాటిని కొనుగోలు చేసే పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. కేంద్రం గ్యాస్ కొరత లేదని చేస్తున్న ప్రచారం అసత్య ప్రచారమని, దేశంలో ప్రజలు గ్యాస్ కోసం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా గ్యాస్ సరఫరాకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సంగం మధు, బాలమల్లు, దొంతర వేణి మహేష్ పాల్గొన్నారు.

# బేగంపేటలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



జనత న్యూస్ బెజ్జంకి : అధిక రసాయన ఎరువుల ద్వారా నేల మరియు పంటల ఉత్పత్తుల్లో పెరుగుతున్న అవశేషాల నివారణకు గ్రామీణ రైతులకు అవగాహన కల్పించె, "జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్" కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టగా అట్టి కార్యక్రమ అవగాహన సదస్సులో భాగంగా మంగళవారం మండల వ్యవసాయ అధికారి బండ సంతోష్ ఆధ్వర్యంలో ఏఈఓ పరకాల సాయిచరణ్ బేగంపేట క్లస్టర్ రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి సదస్సులో రైతులు ఆవు పేడ, ఆవు మూత్రం, బీజామృతం , ఆకుల కషాయాలను వాడి పంటలు సాగు చేసి నాణ్యమైన దిగుబడి పొందాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ కిట్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల విజయ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు భూమి పూజ



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో 10 లక్షల రూపాయల ఈజీఎస్ నిధుల క్రింద మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం గ్రామ సర్పంచి ఎర్రల జానకి రాజు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెజ్జంకి ఎంపీడీవో ప్రవీణ్, ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చింతలపెల్లి పద్మ, పంచాయతీ కార్యదర్శి పాము రాజేంద్రప్రసాద్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# "ఆరోగ్య ఖాకీ" కార్యక్రమానికి విశేష స్పందన



జనత న్యూస్ బెజ్జంకి : సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన , "ఆరోగ్య ఖాకీ" కార్యక్రమంలో భాగంగా మంగళవారం బెజ్జంకి ఎస్సై బి.సౌజన్య మరియు పోలీస్ సిబ్బంది బెజ్జంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా బెజ్జంకి ఎస్సై మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమం సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి వర్తిస్తుందని, ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని తగిన జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# రంజాన్ సందర్భంగా 'ముస్లిం సోదరులకు తోఫా' కార్యక్రమం

**లబ్ధిదారులకు బట్టలు అందజేసిన చైర్‌పర్సన్ దండి లక్ష్మీ**




హుస్నాబాద్, జనత న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరుల కోసం నిర్వహిస్తున్న "తోఫా" బట్టల పంపిణీ కార్యక్రమం మున్సిపాలిటీలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ పాల్గొని లబ్ధిదారులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దండి లక్ష్మీ మాట్లాడుతూ... రంజాన్ పర్వదినం ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వం ముస్లిం సోదరుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే ఈ 'తోఫా' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం అందేలా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బూర్గు లత, కొండ రజిత, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, భూక్యా సంపత్, గడిపే సంపత్, పూదరి వరప్రసాద్, బొల్లి శ్రీనివాస్, ఆకుల రజిత, వైద్యం కిరణ్, గాదేపాక రవీందర్, వాలా సుప్రజ, బత్తుల స్వరూప, గోపగాని శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగడి భూమి కొనుగోలుపై బీఎస్పీ సందేహాలు




హుస్నాబాద్,జనత న్యూస్: హుస్నాబాద్ పట్టణ అంగడి కోసం 2017-18లో కొనుగోలు చేసిన రెండు ఎకరాల భూమిపై బీఎస్పీ నాయకులు సందేహాలు వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సుమారు రూ. 10 లక్షలు చెల్లించినప్పటికీ ఇప్పటికీ భూమి రిజిస్ట్రేషన్ జరగలేదని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. మున్సిపల్ పాలకవర్గం, కమిషనర్ ఈ విషయంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అంగడి ప్రాంగణంలో ఫెన్సింగ్ లేకపోవడంతో కాంట్రాక్టర్లకు వారానికి రూ. 20 వేల వరకు నష్టం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా రేపు జరిగే అంగడి వేలంలో గోవధ నిషేధ చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి, ఆవులు, ఎద్దుల కొనుగోలును నిరోధించాలని బీఎస్పీ పక్షాన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎలగందుల శంకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ బస్టాండ్‌లో సీసీ కెమెరాలపై అవగాహన సదస్సు



హుస్నాబాద్, జనత న్యూస్: పట్టణ భద్రతను మెరుగుపర్చడంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై హుస్నాబాద్ బస్టాండ్‌లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కోంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ... నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు తమ ఇళ్లు, దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే భద్రత మరింత బలోపేతం అవుతుందని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను త్వరితగతిన గుర్తించడం, దర్యాప్తు సులభతరం కావడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీసులకు కూడా ఇవి సమర్థవంతమైన ఆధారాలుగా ఉపయోగపడతాయని వివరించారు.

## కల్వల ప్రాజెక్టు మరమ్మతు కోసం జాగృతి ధర్నా

**-వెంటనే మరమ్మతులు చెపట్టాలని డిమాండ్ -ఎస్ఈ ఆఫీసులో వినతి అందజేత**



తిమ్మాపూర్, జనతా న్యూస్ : కరీంనగర్ జిల్లాలోని శంకరపట్నం మండలంలోని కల్వల ప్రాజెక్టు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి ఆద్వర్యంలో మంగళవారం ఎల్ఎండీ మహాత్మనగర్ లోని ఇరిగేషన్ ఎస్ఈ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ప్ల కార్డులు ప్రదర్శిస్తూ, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని కోరుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎస్ఈ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ శంకరపట్నం మండలంలోని కల్వల ప్రాజెక్టు మత్తడి ధ్వంసం అయి మూడేళ్లు గడిచినా ఇప్పటి వరకు ప్రభుత్వం మరమ్మతులు చేపట్టలేదని అన్నారు. దీనిపై గతంలోనే జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించి ప్రాజెక్టును సందర్శించి ఇరిగేషన్ శాఖ మంత్రితో ఫోన్ లో మాట్లాడినా ఇప్పటి వరకు అధికారులు చర్యలు చేపట్టలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి రైతాంగాన్ని ఆదుకునేందుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ ప్రాజెక్టు ద్వారా శంకరపట్నం, వీణవంక. హుజురాబాద్ మండల రైతులకు సాగు నీరు అందుతుందని, ఈ ప్రాంత రైతులు నీటి కోసం గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే మరోసారి ఉద్యమాన్ని రైతాంగంతో కలిసి ఉధృతం చేసి ఇరిగేషన్ శాఖ మంత్రి ఇంటిని ముట్టడిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు బుడిగె పర్శరాములు గౌడ్, మేకల తిరుపతి, అంకపు శివరాణి, పుతాడి శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, వరాల శ్రీనివాస్, లక్ష్మణ్, రత్నాకరా చారి, నరేష్, అజయ్, విద్యాసాగర్, ఎండ సల్మా, కృష్ణవేణి, అపర్ణ, అంజలి, రోజా రెడ్డి, శిరీష, ప్రసన్న, హరీష్, శేఖర్ పవన్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్, మార్చి 17: వివిధ శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు భద్రతా చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలో, రహదారుల్లో రోడ్లు లేదా డ్రైనేజీల మరమ్మతులు చేపడుతున్న సమయంలో వాహనదారులకు ముందస్తు హెచ్చరికలు అందేలా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. కొన్ని పనులు దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యసాయం అందేలా ఆసుపత్రులకు సూచనలు ఇవ్వాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా 'అరైవ్--అలైవ్' కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రమాదకర మలుపులు, సిగ్నలింగ్, రోడ్డు సూచికలపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో 24 ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రోడ్డు పక్కన పెరిగిన చెట్ల కొమ్మలను కత్తిరించడం వంటి చర్యల ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చన్నారు. నగరంలోని జంక్షన్ల వద్ద సిగ్నలింగ్, లైటింగ్ వ్యవస్థలను మెరుగుపరచాలని సూచించారు. జగిత్యాల రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొదలు, కొమ్మలను తొలగించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఆర్టీఏ కమిటీ సభ్యుడు పడాల రాహుల్, రోడ్లు భవనాల శాఖ ఈఈ నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత కరీంనగర్ కోసం సమిష్టి కృషి అవసరం: కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్: మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమిష్టి కృషితో కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాన్షియస్‌నెస్ క్లబ్బులు చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో డ్రగ్స్ నిర్మూలన కూడా ముఖ్య అంశమని తెలిపారు. అందుకు అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలోని యాంటీ డ్రగ్ కమిటీలు చురుగ్గా పనిచేస్తున్నాయని తెలిపారు. వివిధ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజా రవాణా ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిషేధిత ఇంజెక్షన్లు, టాబ్లెట్లు వినియోగించినా లేదా సరఫరా చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. గత రెండు నెలల్లో జిల్లాలో మూడు డ్రగ్స్ కేసులు నమోదు కాగా ఆరుగురిని అరెస్టు చేసి 578 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఎన్‌సీబీ సభ్యులు రాజేంద్రప్రసాద్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగణన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్: జనగణన--2027 నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని పూర్తి అవగాహనతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని మర్రి చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఈ నెల 15 నుంచి చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జ్ అధికారులు, జిల్లా అదనపు సెన్సెస్ అధికారులకు జనగణనపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. మంగళవారం శిక్షణ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జనగణన ప్రక్రియలో ఉపయోగించే యాప్ రిజిస్ట్రేషన్, పనితీరు తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలపై ఉన్నతాధికారులను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకుని సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. టెక్నికల్ అంశాలు, నియమ నిబంధనలను స్పష్టంగా తెలుసుకొని నవీకరించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. శిక్షణ అందించే అధికారులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించి పాల్గొనే వారి సందేహాలను నివృత్తి చేయాలని పేర్కొన్నారు. మండల చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనపు చార్జ్ అధికారులుగా నాయబ్ తహసిల్దార్లు, పట్టణ చార్జ్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు, అదనపు చార్జ్ అధికారులుగా టౌన్ ప్లానింగ్ అధికారులు, జిల్లా అదనపు సెన్సెస్ అధికారులుగా పలువురు జిల్లా స్థాయి అధికారులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సీపీఓ రామ్ దత్తారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో బాలల హక్కులపై అవగాహన కల్పించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా




కరీంనగర్: బాలల హక్కుల పరిరక్షణపై గ్రామ సభల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. జాతీయ బాలల పరిరక్షణ కమిషన్ సూచన మేరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోలీసులు, ఉపాధ్యాయులకు బాలల హక్కులపై వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల్లో బాలల హక్కులపై అవగాహన కల్పించాలని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు బాలల హక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలల హక్కులు ఉల్లంఘించినప్పుడు ఎదురయ్యే చట్టపరమైన చర్యల గురించి వివరించాలని అన్నారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, గ్రామ కార్యదర్శులు, సర్పంచులకు బాల్య వివాహాలు, బాలల హక్కుల ఉల్లంఘన, బాలల పరిరక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. బాధిత చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సౌకర్యాలు, బాలసదనాల గురించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ అధికారి పర్వీన్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com